క్లుప్తంగా

నేడు బైక్ ర్యాలీ

భూపాపల్లి అర్బన్: జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా నేడు(శుక్రవారం) అవగహన బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సీఐ నరేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీస్, రవాణాశాఖల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ఉదయం 9.30గంటలకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ హాజరవుతున్నారని జిల్లా ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామ కమిటీ ఎన్నిక



చిట్యాల: మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నగరి అశోక్, ఉపాధ్యక్షులుగా తుమ్మ మహేందర్, ఏలేటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా ఉమ్మనవేని రాజు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, రవీందర్ రావు, నవీన్, రాజు, నరేష్, దామెర రాజు, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



భూపాలపల్లి రూరల్: పదవి కాలం పూర్తయిన పట్టణంలోని సుబాస్‌కాలనీలో 17 వార్డు మున్సిపాల్ కౌన్సిలర్ మురళి, కోఆప్షన్‌మెంబర్ బేతోజు వజ్రమణి–బీబీచారిలను కాలనీకి చెందిన జాంభవ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కాలనీ అభివృద్ధికి, కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మచ్చ భద్రయ్య, కొడెపాక శంకర్, కలువల రాజమొగిలి, సుధాకర్, కుమార్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు పథకాలు వర్తింపజేయాలి



ములుగు రూరల్: ఆశవర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశవర్కర్లను ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద నియమించారని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని అన్నారు. ఆశవర్కర్లు పారితోషికాల పద్ధతిలో గ్రామీణాప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అర్హులైన ఆశాలకు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, తదితర సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నీలాదేవి, మంజుల, రమాదేవి, కవిత, సంధ్య, ఈశ్వరి, రజిత, సౌజన్య, శోభ, వాణి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో అన్నదానం



గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మునిగాల వెంకన్న అతడి భార్య అన్నపూర్ణ జ్ఞాపకార్థం గురువారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లెక్చరర్లు వెంకన్న, కార్తీక్ రెడ్డి, హిమబిందు, రజియా, సతీష్, అనిత, శోభారాణి, సోమనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం, పాత్రాపురం, ఉప్పేడు, వీఆర్‌కేపురం , వీరాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1000 విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు, జంతికలు, ఆటబొమ్మలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై కొప్పుల తిరుపతి హాజరై విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. చదువు నేర్పిన గురువులకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.

ఎన్నికల కోడ్ వర్తించదా?



చిట్యాల: తొలగించకుండా ఉన్న బ్యానర్లు



టేకుమట్లలో..

- 29నుంచి అమల్లోకి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్
- బ్యానర్లను తొలగించని అధికారులు

చిట్యాల/టేకుమట్ల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈనెల 29 నుంచి అమలులోకి వచ్చింది. అయిన చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాల్లో రాజకీయ నాయకుల బ్యానర్లు మాత్రం అధికారులు తీయడం లేదు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పండుగ శుభాకాంక్షల కోసం మండల కేంద్రాల్లో, గ్రామాల్లో బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్‌అమలులోకి వచ్చిన సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఎన్నికల కోడ్ వర్తించదా? అని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా వివిధ పార్టీలు నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్‌లను అధికారులు స్పందించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్: ఇటీవల బీహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. దీంతో విజయం సాధించిన వైష్ణవి, అంజలి, రుజ్జానైమా, హాసినిలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు గురువారం అభినందించారు. అలాగే తెలంగాణ టీంకోచ్‌గా వ్యవహరించిన పెద్దాపూర్ జెడ్పీస్కూల్ పీటీ కూస మమతను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ చాగంటి ఆనంద్, కోశాధికారి సాంబరాజు తదితరులు ఉన్నారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన మహాత్మాగాంధీ వర్ధంతిలో ఎమ్మెల్యే పాల్గొన్ని గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

పరామర్శ

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కట్టగాని గోపాల్, నాగిరెడ్డి కొమురయ్య, మండల కేంద్రానికి చెందిన సామాల జగన్నాథం ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ప లు కారణాలతో ఇటీవల మృతి చెందిన బాధి త కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

- హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ వెంకటరమణ



మాట్లాడుతున్న వెంకటరమణ

మల్హర్: యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ తీగల వెంకటరమణ అన్నారు. జిల్లా కోఆర్డినేటర్ చెరుకుపల్లి రవీందర్ అధ్యక్షతన మండలంలోని తాడిచర్ల గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించే ఉచిత యోగా శిక్షణ తరగతులకు వెంకటరమణ హాజరై మాట్లాడారు. ప్రతీ మనిషి వివిధ రకాల ఆలోచనలతో నిత్యం సతమతమవుతారని, వాటి ద్వారా మానసిక శారీరక రుగ్మతలు తయారవుతాయన్నారు. వాటిని పారద్రోలేందుకు యోగా, ధ్యానాలు దివ్య ఔషధంగా పనిచేస్తాయని తెలిపారు. యోగా శరీరానికి ఉపకరిస్తే ధ్యానం మనసును శుద్ధి చేస్తుందని తద్వారా శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ కో ఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్, భూపాలపల్లి సెంటర్ కోఆర్డినేటర్ చెరుకుపల్లి మాధవి, సాధకులు విష్ణు, అరుణ్, గంగాధరచారి, మాధవరెడ్డి, నరేష్, శ్రీనివాస్, సమ్మయ్య, మిశ్రా పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

కాటారం: గత ప్రభుత్వం హయాంలో ఎంపికైన దళితబంధు లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు నముండ్ల సంపత్ మహారాజ్, ఉపాధ్యక్షుడు వేమునూరి జక్కయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. దళితబంధు నిధుల అంశంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం అన్నారు. కలెక్టర్ అకౌంట్లో ఉన్న నిధులను గ్రౌండింగ్ పూర్తి అయిన లబ్ధిదారుల ఖాతాలోకి మళ్లించాలని మంత్రి శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు భూతం మధూకర్, కుమ్మరి తిరుపతి, పంథకాని సద్వలి, రామ్మన్న, బొడ్డు రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



కాటారం: అవగాహన కల్పిస్తున్న అధికారులు



టేకుమట్లలో..

కాటారం: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్సిన అవసరం ఉందని తహసీల్దార్ నాగరాజు, ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. మండలంలోని అంకుషాపూర్ ఎస్సీకాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సీ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరు కలిసి మెలిసి ఉండాలని కుల వివక్ష పాటించరాదని సూచించారు. దళితులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. గిర్దావర్ వెంకన్న, అట్రాసిటీ కమిటీ సభ్యుడు బోడ రాజు, అంబేడ్కర్ సంఘం నాయకులు మంత్రి మధు, బాలరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టేకుమట్ల: రాజ్యాగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కుందనపల్లిలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబల్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు పొనగంటి బాబు, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసే వరకూ పోరాటం

- మిట్టపల్లి సురేందర్



చిట్యాల: పోస్టర్ ఆవిష్కరిస్తున్న సురేందర్

టేకుమట్ల/ మొగుళ్లపల్లి/చిట్యాల: ఎస్సీ వర్గీకరణ చేసే వరకూ పోరాటం నిర్వహిస్తామని మాదిగ కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్‌మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు–వెయ్యి గొంతుకలు చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను గురువారం టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండల కేంద్రాల్లో వేర్వేరుగా మాదిగ కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్‌మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట భిక్షపతి, ఏకు శంకర్, కోకిల రవి, రాజేందర్, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, బుర్రసాగర్, అందెకుమార్, మంగళపెల్లి శ్రీనివాస్, నిమ్మల ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేనుకుంట్ల శంకర్, పాల శంకర్, ఇల్లందుల శంకర్, మచ్చ శ్రీకాంత్, వాసాల రవి, మచ్చ సారయ్య, నర్సయ్య, సార య్య, చిన్నపైడి, చిట్యాల మండల అధ్యక్షుడు దొడ్డె శంకర్, జిల్లా, ఓదేలు, మొగిలి పాల్గొన్నారు.

నర్సిరెడ్డిని గెలిపించాలి

ఏటూరునాగారం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలని తెలంగాణ ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల ఉప్పస్వామి, పల్లె నాగరాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీఎస్ యుటీఎఫ్, టీపీటీఎఫ్ ఉమ్మడి అభ్యర్థిగా నర్సిరెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. విద్యారంగంపై సంపూర్ణ అవగాహన కలిగిన ఆయనకు సంఘాలకు అతీతంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

హామీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న వెంకటరమణారెడ్డి

రేగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును విస్మరించి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు రఘుసాల తిరుపతి, కోలేపాక భిక్షపతి, భద్రయ్య, ముద్దమల్ల సమ్మయ్య, బండి రమేష్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి



మల్హర్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వాసవి క్లబ్, వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, వైశ్య సంఘం సభ్యులు కుక్కడపు అశోక్, కుక్కడపు వెంకటేశ్వర్లు, రేపాల ధనుంజయ్, రేపాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న రాజ్‌మహ్మద్

చిట్యాల: మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజ్ మహ్మద్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి

- వైద్యాధికారి మౌనిక



టేకుమట్ల: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కాటారం: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాటారం మండలంలోని ఆరోగ్య సబ్ సెంటర్లలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని మౌనిక మాట్లాడుతూ.. బహుళ ఔషధ చికిత్సతో కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో అంగవైకల్యం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్పర్శలేని ఎర్రని, రాగి, గోధుమ రంగు గల మచ్చలు, కాళ్లు చేతులలో తిమ్మిర్లు, మొద్దుబారిన మచ్చలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, వెంకన్న, ఏఎన్‌ఎంలు మనోరమ, కుమ్మరి రజిత, సుజాత, లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్పర్ఫ్ లెప్రసిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి గుర్తింపు, నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యుడు డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి, మమత, విద్యాసాగర్, సిహెచ్‌ఓ మంజుల, ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

టేకుమట్ల: ప్రజలందరూ ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆకాజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో జాతీయ కుష్టు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధురిమ, హెచ్ఇఓ జమాలుద్దీన్, హెల్త్‌అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ఎఎన్ఎమ్‌లు సంగీత, భాగ్యలక్ష్మి, సునీత, రేణుక, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కుష్టు నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాణి తెలిపారు. భిక్షపతి, సూపర్ వైజర్ సునీత, జమున పాల్గొన్నారు.

రేగొండ: కుష్టు వ్యాధి నిర్మూలనకు మండల వైద్యాధికారిని హిమబిందు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చర్మం పైన స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్ఓ ఈర్యా నాయక్, వైద్యురాలు చందన, రూపేష్, ఫార్మసిస్ట్ సులక్షన, హెల్త్ సూపర్‌వైజర్ వినోదలక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ పోచయ్య, నోడల్ అధికారి రామరావు తదితరులు పాల్గొన్నారు.



రేగొండ: మాట్లాడుతున్న హిమబిందు



మొగుళ్లపల్లిలో..



కాటారం: అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మౌనిక

జీతాలు చెల్లించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది

టేకుమట్ల: మూడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చెల్లించాలని కోరుతూ.. ఇన్‌చార్జ్ ఏపీఓ వినీల ఆధ్వర్యంలో ఎంపీఓకు ఉపాధి హామీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం విజయవంతం కావాడానికి ఈజీఎస్ సిబ్బంది ఇబ్బందులు పడి పని చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకుని జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రంలో ఉపాధిహామీ సిబ్బంది ఇన్‌చార్జ్ ఈసీ లింగమూర్తి, టీఏలు మానస, వెంకటేష్, రఘుపతి, సుస్మీత, శంకర్, రామస్వామి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

- రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్



సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: నిరుపేదలకు ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. గురువారం మండలంలోని ముళ్లకట్ట గ్రామంలోని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయడంతో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సభలో అర్హులను స్వయంగా ప్రజల సమక్షంలో ప్రజా నిర్ణయం ద్వారా ఎంపిక చేశామన్నారు. పదేళ్ల తరువాత తొలిసారిగా రేషన్ కార్డులు జారీ చేశామన్నారు.

గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

చిట్యాల: ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను చేయడం సరికాదని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్ర కిరణ్, నాగరాజు, రాజు, వెంకటేష్ , శ్రీకాంత్, రమణకుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.